క్లుప్తంగా

వైభవంగా మహా పూర్ణాహుతి


యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

తుక్కుగూడ: మున్సిపల్ పరిధిలోని జిన్నాయి గూడ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం శ్రావణమాసం, స్వాతి నక్షత్రం సందర్భంగా మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ ప్రాగణంలో యజ్ఞం చేశారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేసి, ఆలయ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జీ.శివశంకర్, పూజారులు అజయ్‌శర్మ, మురళీశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యగిరి ఎల్లమ్మకు బోనాల సమర్పణ


భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

తుక్కుగూడ: మున్సిపల్ పరిధిలోని సూర్యగిరి ఎల్లమ్మ ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో భారీగా తరలివచ్చారు. బోనాలు తీసి, సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ ఆలయ ట్రస్టీ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, పాలక మండలి సభ్యులు, పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగాలకు పెట్టింది పేరు 'నందు ఆర్మీ అకాడమీ'

చైర్మన్ నందునాయక్


అభ్యర్థులను సన్మానిస్తున్న సభ్యులు


హుడాకాంప్లెక్స్: ప్రభుత్వ ఉద్యోగాలను సాధించేలా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీదని ఆ సంస్థ చైర్మన్ నందునాయక్ అన్నారు. మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌ఎస్‌సీ జీడీ కానిస్టేబుల్ ఫలితాల్లో నందు ఆర్మీ అకాడమీ నుంచి 30 మంది శిక్షణ తీసుకున్న వారిలో 25 మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్‌ఐ ఫలితాల్లో తమ దగ్గర శిక్షణ తీసుకున్న విద్యార్థుల్లో 40 మంది ఎస్‌ఐ ఉద్యోగాలు సాధించారని వివరించారు. అనంతరం ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న శంకర్

పహాడీషరీఫ్: కోట్లాది రూపాయలతో జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరాంకాలనీలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ అన్నారు. శ్రీరాం కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న శ్రీరాంకాలనీలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషితో సీసీ రోడ్లు, డ్రైనేజీ పైప్‌లైన్ల పనులు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమంలో ప్రకటించిన రూ.25 కోట్లతో కూడా వార్డుల్లో డ్రైనేజీ పైప్‌లైన్లు వేసేందుకు మంత్రి అధికారులను ఆదేశించారన్నారు.

ఘనంగా తీజ్ వేడుక


వేడుకలో పాల్గొన్న మంత్రి సబిత, ఎమ్మెల్సీ వాణిదేవి, జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి

మహేశ్వరం: మహేశ్వరం మండలం హర్షగూడలో మంగళవారం జరిగిన బంజారాల తీజ్ వేడుక ఘనంగా నిర్వహించారు. తీజ్ పండుగకు మంత్రి సబితారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బంజారా సోదర, సోదరిమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభివాణిదేవి, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఉప సర్పంచ్ జె.రవినాయక్, ఎంపీటీసీ విజయ్‌నాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ టాప్

మంత్రి సబితా ఇంద్రారెడ్డి


మీర్‌పేటలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మీర్‌పేట: అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని మంత్రి సబితా రెడ్డి పేర్కొన్నారు. మీర్‌పేట కార్పొరేషన్ పరిధి 28, 33 డివిజన్లలో రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్ల పనులకు మంత్రి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలు, రెండు కార్పొరేషన్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్‌లీడర్ భూపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు జిల్లెల అరుణ, భీంరాజ్, మీర్‌పేట బీఆర్‌ఎస్ అధ్యక్షులు కామేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన అనితానాయక్

బీజేపీ రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి అనితా నాయక్ మంత్రి సబితారెడ్డి సమక్షంలో మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అనితానాయక్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సబితారెడ్డికి శుభాకాంక్షలు

మీర్‌పేట: మహేశ్వరం నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మంత్రి సబితారెడ్డిని ప్రకటించిన సందర్భంగా మీర్‌పేట కార్పొరేషన్ కాలనీల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఒంటేరు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గాయత్రినగర్‌లోని శారదాలక్ష్మీనరసింహ ఆలయంలో మంత్రి పేరున ప్రత్యేక పూజలు చేసి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాంచందర్, నాయకులు బాలప్ప, రమేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌చారి, మల్లారెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, కాలనీల ఫెడరేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డిలు ఉన్నారు.

మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

బడంగ్‌పేట్: మంత్రి సబితారెడ్డికి మహేశ్వరం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడంతో మంగళవారం బడంగ్‌పేట కార్పొరేషన్ బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, నాయకులు, మహిళలు మంత్రికి అభినందనలు తెలిపేందుకు పోటీ పడ్డారు. బొకేలతో శాలువలతో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డిప్యూటీ మేయర్ ఇబ్రాంశేఖర్, కార్పొరేటర్లు స్వప్న, దీపికరెడ్డి, సంరెడ్డి స్వప్న, రామిడి కవిత, రాంరెడ్డి, పి.శోభా, ఎస్. అర్జున్, లిక్కి మమత నాయకులు జంగారెడ్డి, ఆనంద్‌రెడ్డి, కృష్ణ, బల్వంత్, శే శేఖర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బీఎంఎస్ పార్టీ అధ్యక్షుడు రాంరెడ్డి, సంతోష్, అశోక్, సాయి, కృష్ణారెడ్డి, జగన్‌రెడ్డి డివిజన్లలోని పలు కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, మహిళలు ఉన్నారు.


అభినందనలు తెలుపుతున్న కార్పొరేటర్లు

బాధిత కుటుంబానికి పరామర్శ


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి సబితారెడ్డి, తదితరులు

కందుకూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మండల పరిధిలోని అన్నోజిగూడకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు పుచ్చల గణేశ్ కుటుంబాన్ని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పరామర్శించారు. మంగళవారం జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవితో కలిసి వెళ్లారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుని, అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. వారి వెంట జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కాకి ఇందిరదశరథ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్‌ముదిరాజ్, ఎంపీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, నాయకులు దశరథ, తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, గొరెంకల రామకృష్ణ, గణేశ్, విఘ్నేష్‌రెడ్డి, ఎడ్ల కృష్ణ, మహేందర్, రాజు, మహేందర్, వెంకటేష్, సురేష్, విక్రమ్‌గౌడ్, గిరి తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథతో ఇంటింటికీ తాగునీరు


పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న హసన్ షా తదితరులు

పహాడీషరీఫ్: మిషన్ భగీరథ ఫేజ్–2 పనులతో ప్రజలకు తాగునీటి కష్టాలు తీరనున్నాయని జల్‌పల్లి మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ దిలుసా హసన్ షా అన్నారు. ఎర్రకుంటలోని అల్–ఆమోదీ ఫిల్లింగ్ స్టేషన్ నుంచి ప్రారంభమైన పైప్‌లైన్ పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జల్‌పల్లి మున్సిపాలిటీలో మిషన్ భగీరథ పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలకు నీటి కష్టాలు ఉండేవన్నారు. ప్రస్తుతం ఫేజ్–2 పనులలో భాగంగా రిజర్వాయర్లు, పైప్‌లైన్లు వేస్తుండడంతో ప్రతి ఇంటికి కృష్ణా మంచి నీరు సరఫరా కానుంది. ప్రజలంతా నీటి కనెక్షన్లు తీసుకొని జలమండలి అధికారులకు సహకరించాలన్నారు. మంత్రి సబితారెడ్డి, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కృషితోనే జల్‌పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఉస్మాన్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సయ్యద్ జావిద్, షేక్ ఫక్రుద్దీన్, షేక్ సల్మాన్ తదితరులకు మంత్రి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మంత్రి సబితా జల్‌పల్లి మున్సిపాలిటీలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నామన్నారు. సబితారెడ్డికి మరోసారి సీటు దక్కడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎక్బాల్ బిన్ ఖలీఫా, సీనియర్ నాయకుడు ఎం.ఎ.హుస్సేన్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను విస్మరించిన బీఆర్‌ఎస్

- వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల బాబురావు


కందుకూరులో మాట్లాడుతున్న ముదిరాజ్ మహా సభ నాయకుడు బాబురావు తదితరులు

కందుకూరు: తెలంగాణలో ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కల్పించని బీఆర్‌ఎస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల బాబురావు హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఒక్క శాతం కూడా లేని బ్రాహ్మణులు, వైశ్యులు, వంజర తదితర కులాలకు సీట్లు కేటాయించిన కేసీఆర్ తెలంగాణలో 56 లక్షల మంది ఉన్న ముదిరాజ్‌లకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. వెలమలకు 8, కమ్మలకు 5, మున్నూరు కాపులకు 4, యాదవులకు 4 ఇలా అన్ని కులాలకు అవకాశం కల్పించి ముదిరాజ్‌లను మోసం చేశారని విమర్శించారు. పటాన్‌చెరువులో నీలం మధు, సంగారెడ్డిలో పులిమామిడి రాజు, మునుగోడులో రవి ఇలా ముదిరాజ్‌లకు టికెట్లు ఇస్తానని చెప్పి ఆశ చూపి చివరికి మొండి చెయ్యి చూపారని విమర్శించారు. ముదిరాజ్‌లు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పనికి రారా..? అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీకి ముదిరాజ్‌లు ఓట్లు వేయరని, వారిని ఓడించడమే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త పిన్‌కోడ్ వాడాలి

కందుకూరు: స్థానిక పోస్టాఫీసు పరిధిలోని గ్రామాల ప్రజలు కొత్తగా వచ్చిన పిన్‌కోడ్ నంబర్ 500113నే వాడాలని సబ్ పోస్టుమాస్టర్ మార్కండేయ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. కందుకూరు పోస్ట్ ఆఫీస్ పరిధిలోని చిప్పలపల్లి, పోరండ్ల, మరళీనగర్, ధన్నారం, పులిమామిడి, దావూద్‌గూడ, పెద్దమ్మతండా, బంజరుగడ్డతండా, జైత్వారం, బాచుపల్లి, పెరుగూడ, గఫూర్‌నగర్, కొత్తూర్, నేదునూరు, మాన్యగూడ, గూడూరు, బండమీద గూడూరు, మాలగూడూరు, కటికపల్లి, దెబ్బడగూడ, తిమ్మాయిపల్లి, ఎన్‌టీఆర్‌తండా, అన్నోజిగూడ, మహ్మద్‌నగర్, కొత్తగూడ, కందుకూరు తదితర గ్రామాల ప్రజలు పిన్‌కోడ్‌ను తాము వినియోగించే ఉత్తరాలు, అడ్రస్ నమోదు చేసే చోట కొత్త పిన్ కోడ్‌ను ఉపయోగించాలని ఆయన కోరారు.

డిగ్రీ అడ్మిషన్ల గడుపు పొడిగింపు

బడంగ్‌పేట్: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అడ్మిషన్ల గడువు పొడిగించారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్.రాధిక ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 4వరకు పొడిగించారని తెలిపారు. బడంగ్‌పేట డిగ్రీ కాలేజీలో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, రిటైల్ ఆపరేషన్ అండ్ లాజిస్టిక్స్ కోర్సులలో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటి కోసం ప్రవేశ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హులైన విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. దోస్త్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

ఎల్‌బీనగర్‌లో కాషాయ జెండా ఎగురవేయాలి

కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ రవికుమార్

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగుర వేయాలంటే బూత్ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్రస్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ పార్టీకి సమయమిచ్చి పనిచేయాలని బీజేపీ కర్ణాటక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ రవికుమార్ అన్నారు. మంగళవారం వనస్థలిపురం డివిజన్ ఎఫ్‌సీఐ కాలనీలో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ వర్క్‌షాపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సమస్యలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై నాయకులతో చర్చించి, సరళ నమో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. విధాన సభ, డివిజన్ స్థాయిలో సోషల్ మీడియా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టీమ్ యొక్క పనితీరుపై సమీక్షించారు. శక్తి కేంద్ర పోలింగ్ బూత్ అధ్యక్షులతో రాజకీయ పరిస్థితులు, వ్యూహాలపై చర్చించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా (అర్బన్) అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎల్‌బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్, నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, టి.విజయ్‌కుమార్, అంజన్‌కుమార్‌గౌడ్, అశోక్‌కుమార్, కృష్ణవేణి, చిన్నయాదవ్, భార్గవ్, రేవతి, చైతన్య పాల్గొన్నారు.

మహేశ్వరంలో బీజేపీ జెండా ఎగురవేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్యం

దిల్‌సుఖ్‌నగర్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం రాత్రి ఆకేపురం డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో డివిజన్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి,బూత్ స్థాయి అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రవి సుబ్రహ్మణ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపి సత్తచాటాలని పిలుపునిచ్చారు. అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుదర్శన్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరజ్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి


అభివృద్ధి పనులపై సమీక్ష జరుపుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు .బాక్స్ డ్రెయిన్, వరద నీటి కాలువలు, ఇతర అభివృద్ధి పనులపై మంగళవారం ఎమ్మెల్యే తన నివాసంలో అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పనుల ఆలస్యంపై వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో కాంట్రాక్టర్లకు బిల్స్ ఆలస్యంగా వచ్చేవని, ఇప్పుడు వెంట వెంటనే వస్తున్నాయన్నారు. ఇంకా ఎవరికైనా బిల్స్ రాకపోతే వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్లు అధికంగా సిబ్బందిని నియమించి పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు.వరద నీటి కాలువలు పూర్తయితే నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఒక్క కాలనీ కూడా నీట మునిగే అవకాశమే ఉండదన్నారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి పనులలో జాప్యం జరగాకుండా త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈఈ కోటేశ్వరరావు, డీఈలు రఫీ, కనకయ్య, ఏఈలు హేమ, సురేష్, విజయ్, ప్రజ్ఞ పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో పెరిగిన ఓట్లు

- మూసాయిదా జాబితాలో వెల్లడి

ఎల్‌బీనగర్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఓటర్ల మూసాయిదా జాబితాను అధికారులు ప్రకటించారు. 45 రోజుల పాటు సాగిన ఓటర్ల నమోదు, తొలగింపుపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల అనంతరం మూసాయిదా జాబితాను విడుదల చేశారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించే ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఓటర్ల జాబితా సవరణ కూడా చేపట్టారు.బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లినవారి జాబితా, మృతుల పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు.

బూత్‌లు కూడా పెరిగాయి...

ఎల్‌బీనగర్‌లో గత ఎన్నికల కంటే ఈసారి భారీగా ఓటర్లు పెరిగే అవకాశం ఉంది. మొదటి మూసాయిదా జాబితా ప్రకారం 11,954 మంది ఓటర్లు పెరగడంతో 25 బూత్‌లను కూడా అధికారులు పెంచారు.



అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

	గత సంవత్సరం	ఈ సంవత్సరం
మొత్తం ఓటర్లు :	5,34,811	546965
పురుషులు :	2,79,994	2,85,957
మహిళలు :	2,54,676	2,60,660
ఇతరులు :	92	97
సర్వీస్ ఓటర్లు :	49	51
పోలింగ్ కేంద్రాలు :	545	570

ఉన్నత లక్ష్యంతో చదవాలి

బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి

యాచారం: విద్యార్థులకు పాఠశాల స్థాయి ఎంతో విలువైందని, ఉన్నత లక్ష్యంతో చదివి గొప్పవ్యక్తులు కావాలని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి అన్నారు. వంశీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలకు 100 బెంచీలు, యాచారంలోని చిరువ్యాపారులకు 28 తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే గొప్ప వ్యక్తులయ్యారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని తెలిపారు. పాలకులు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు, ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి కృషి చేయాలని సూచించారు. విద్యపై ఎంత ఖర్చు పెడితే దేశాభివృద్ధి అంతే వేగంగా ముందుకు వెళ్తుందని చెప్పారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని చిరువ్యాపారులు ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. కార్యక్రమంలో యాచారం ఎంపీపీ సుకన్య, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా, బీజేపీ రాష్ట్ర నాయకులు పోరెడ్డి నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి, అంజయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్, నాయకులు యాదయ్య, జంగయ్య, రమేష్, విజయ్‌కుమార్, శ్రీధర్‌గౌడ్, రమేష్, నరేష్, నాగరాజు, గణేష్ నాయక్, శ్రీనాథ్, దయాకర్ పాల్గొన్నారు.



పాఠశాలకు బెంచీలను అందజేసిన మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి

గుడిసెవాసులకు ఆర్థిక సాయం

వనస్థలిపురం: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం సంభవించి రెండు గుడిసెలు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి మంగళవారం గుడిసెవాసులను పరామర్శించారు. ఆహార పదార్థాలు, దుస్తులు, పిల్లల పుస్తకాలు పూర్తిగా కాలిపోవడంతో సామ రంగారెడ్డి వారికి తక్షణ అవసరాల కోసం రూ.10 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రవెల్లి సత్యనారాయణ, గంగం శ్రీను పాల్గొన్నారు.

108 పైలెట్స్, ఈఎంటీ పోస్టుల దరఖాస్తుల ఆహ్వానం

వనస్థలిపురం: ఈఎంఆర్‌ఐ (108) సంస్థలో పైలెట్స్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ (ఈఎంటీ) పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా 108 ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా మేనేజర్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 23, 24 తేదీల్లో హయత్‌నగర్‌లోని 108 కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. పైలెట్ పోస్టుకు ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణతతో పాటు బ్యాడ్జ్ డ్రైవింగ్ లేదా హెవీ లైసెన్స్‌తో 2 సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం, ఈఎంటీ పోస్టుకు బీఎస్సీ (బీజెడ్‌సీ), లేదా ఏదైనా లైఫ్ సైన్స్ గ్రూప్, బీఎస్సీ ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ ఉండాలన్నారు.

కార్మికుల ఆందోళన.. పడకేసిన పారిశుద్ధ్యం

- రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం
- దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులు


బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ మహిళా థీమ్ పార్క్ పక్కన పేరుకపోయిన చెత్త

ఎల్‌బీనగర్: తమను పర్మనెంట్ చేయాలంటూ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన ఆందోళన కారణంగా ఎల్‌బీనగర్ మూడు సర్కిళ్ల పరిధిలో పలుచోట్ల చెత్త పేరుకుపోవడంతో పాటు రోడ్లపై దుమ్ముతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత ఐదు రోజులుగా పారిశుద్ధ్య కార్మికులు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని విధులను బహిష్కరించి ఉదయం నుంచీ మూడు సర్కిళ్ల కార్యాలయం ఆవరణలో బైఠాయిస్తున్నారు. దీంతో కాలనీల్లో పారిశుద్ధ్య పనులు పడకేసి కాలనీల్లో, ప్రధాన రహదారులలో చెత్త పేరుకుపోయి దుర్గంధభరితంగా మారడంతో అటుగా వెళ్లాలంటే దుర్వాసనతో కాలనీ వాసులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పాటు కాలనీ రోడ్లపూ దుమ్ము, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి ప్రయాణికులను ఇబ్బందికి గురి చేస్తున్నాయి. పలు కాలనీలలో రోడ్లపై ఇసుక పేరుకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మాత్రం తమ డిమాండ్లకు ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు.